# లోన్లీలే(కే)డీ

— పి.పాండురి

**సి**టీ బస్‌స్టేషన్. దసలా, దీపావళి పండుగల సందర్భంగా పుట్టింటికెళ్ళే పడుచులతో కలర్‌ఫుల్‌గా కళకళలాడుతోంది. ఇసుకువేస్తే రాలనంత జనం. వీరి సందడికి తోడుగా టి.వి. సెట్టుల జోరు. కలర్స్ కోసం ప్రత్యేకంగా కాంపులు వేసి ఫోజులు పెడుతు తిరుగుతున్న కుర్రాళ్ళు.

మధ్య మధ్య బస్సుల రాకపోకల గురించి, జేబుదొంగల గురించి వివరంగ అనౌన్సర్ ప్రకటనలు చేస్తున్నాడు. ప్లాట్‌ఫారం నంబర్ 3 వద్ద విర్యాలగూడ వెళ్ళడానికై చేతిలో బ్లూ కలర్ సూట్‌కేస్ పట్టుకొని వెయిట్ చేస్తున్నాడు శంకరం. నీరసంగా ఓ సారి చేతి వాచ్‌కేసి చూస్కున్నాడు. సమయం రాత్రి తొమ్మిది. షిట్ ఇంకా అరగంట అనుకుంటూ ప్రక్కనే వున్న క్యాంటీన్ లో కెళ్ళి ఓ కప్పు కాఫీ తాగి, ఆ ప్రక్కనే వున్న బుక్‌స్టాల్‌లో 'మయూరి లేటెస్ట్ సంచిక కొనుక్కొని తిరిగి ప్లాట్‌ఫారం దగ్గరికొచ్చి నిలబడ్డ శంకరం ప్రక్కనే కొద్ది దూరంలో ఓ యువతి తదేకంగా తనవేపే చూస్తూండటం గమనించాడు. అందానికి నిర్వచనంలా వున్న ఆమె రూపం నుండి చూపులు మరలటం లేదు. వయసు ఇరవై అయిదుండొచ్చు. చేతిలో ఓ సూట్‌కేస్. ఒక్కతే వున్నది. బహుశ పుట్టింటి కెళుతుందేమో. పెళ్లి అయిందా లేదా అని ఓ మారు మెడ, కాళ్లవేపు దృష్టి సారించాడు. మంగళసూత్రం, కాళ్లకు మట్టెలు కాని లేవు. అయినా ఈ రోజుల్లో అవి ఎవరు పెట్టుకుంటున్నారు? అంతా తన పిచ్చిగాని. ఆ అందాల భరణ కూడా శంకరం నుండి చూపులు త్రిప్పటం లేదు. "రూపమెంత రుచిరా దీని సూపుకంత కసిరా" అని మనసులోని మన్మధుడు గోలచేయసాగాడు. ఓ సారి తన ఎక్స్(సెక్స్)రే కళ్లతో ఆమె రూపాన్ని ఆపాదమస్తకం నఖశిఖ పర్యంతం శోధించాడు.

గుండ్రని ముఖం, ఆల్చిప్పల్లాంటి కళ్ళు, ఆ కళ్లలోని కనుపాపలలో కవ్వింపు, తీర్చిదిద్దిన కనుబొమలు, నల్లమలై అడవుల్లో సంచరించే నాగుపాములాంటి నాలుగడుగుల జడ జఘనాలకు లయబద్ధంగా తాకుతోంది. చెదరని చెక్కిళ్లు, గులాబి రేకుల్లాంటి పెదాలు, దానిమ్మ గింజల్లాంటి పలువరుస, బ్లూ కలర్ బ్లౌజ్‌లో బలవంతాన పగడ్బంధీగా బందీలైన స్వర్ణశిఖరాల్లాంటి ఎత్తులు, సముద్రపు, అంచుల్లాంటి పొట్ట, నాజూకైన నడుము మధ్యలో రూపాయి బిళ్ళంత వెడల్పయిన నాభి, దానికింత బెత్తెడు దూరంలో మోడ్రన్‌గా కట్టిన చీరకుచ్చిళ్ళు... సతి చెంతలేని ఏడురోజుల (ఏకాంతవాసం గడిపిన శంకరాన్ని) రెచ్చగొడుతోంది. సముద్రంలో ఉవ్వెత్తున లేచి ప్రళయాన్ని సృష్టిస్తూ విరుచుకుపడే కెరటంలా అతని అంతర్లీన కామావేశం, రాంగ్‌సైడ్‌కు తిప్పుతోంది. ఎవరో సడన్‌గా తగిలే సరికి ఈ లోకం లోకి వచ్చిన శంకరం ప్లాట్‌ఫారం మీదికి తమ చేరుకోవల్సిన బస్సురావడంతో ఎక్కి కూర్చున్నాడు. అరగంట ముందే బస్సు వెళ్లటం వల్ల బస్సులో సిట్టింగ్ కెపాసిటి కూడ పూర్తిగాలేదు. చివరి ఒక సీటు ఖాళీగా వుంది. దాని ముందున్న డబుల్ సీట్లలో ఒకటి తనదేనని చూసి కూర్చున్నాడు. కాని చూపులు మళ్లీ కిటికి గుండా వెతక సాగాయి. ఆవిడ కన్పించక పోయేసరికి తన "అంటీనాను" ఈ వైపుకు మళ్లించాడు. సరిగ్గా అదే సమయంలో.

"ఎక్స్క్యూజ్ మి" అన్న ఆ కోమలాంగి పిలుపు మన్మధ బాణంలా రివ్వున దూసుకొచ్చి ఎదలో గుచ్చుకున్నట్లయింది శంకరానికి.

"చెప్పండి... ఎంతకాలం"

"నా సీటు నెంబర్ ఇరవైతొమ్మిది మరి మీది" అడిగింది.

"ఓ సారీ! తన ప్రక్క సీటు నంబరు చూపి 'ఇదేనండి మీ సీటు'

"థాంక్యూ" అంటూ శంకరాన్ని తాకుతూ వచ్చి అతని ప్రక్క సీటులో కూర్చుంది.

"ఎక్కడికెళ్లాలండి" కల్పించుకుంటూ అడిగాడు.

"నల్గొండ వరకు మరి మీరు" ఎదురు ప్రశ్నవేసింది.

"మిర్యాలగూడ వరకు"

"మా స్టేజి వరకు కంపెని అన్నమాట" నవ్వుతూ అంది.

"థాంక్యూ" శంకరం సమాధానం.

బస్సు బయల్దేరడంతో వారి సంభాషణ సాగలేదు. నల్గొండ వరకు వెళ్లాలంటే కనీసం రెండు గంటలైనా పడుతుంది. అంతసేపు ఒంటరిదైన ఈ తుంటరి దానితో "రసిక రామాయణం" మొదలెడితే...

నీ ఆలోచనలకు మేము సిద్దమే అన్నట్లు లైట్లన్నీ ఆరిపోయాయి. కారు చీకటిని చీల్చుకుంటూ ప్రయాణిస్తోంది బస్సు! రాత్రి పదవ్వడం వల్ల అందరూ నిద్రలోకి జారుకున్నారు ఆకలితో వున్న శంకరం, ఆ యువతి తప్ప. మాట్లాడితే సిగతా వారికి డిస్ట్రబ్ అవుతుందని చేయికి పని కల్పించి ఆమె తొడమీద వేశాదు ఎడం చేతిని. నో రియాక్షన్. కొంత దూరం వెళ్లాక డ్రైవర్ వేసిన సడన్ బ్రేక్‌కి అమాంతం ఆమెపై పడ్డాడు.

నరాలు జివ్వు మన్నా తమాయించుకొని "సారి" అని చెప్పాడు.

"ఫర్వాలేదురెండి బస్సు ప్రయాణంలో ఇలాంటివి మామూలే" అందావిడ. అప్పటికే రూటు క్లియర్ అని తెలుసుకున్న శంకరం ఆ మాటలకు రెచ్చిపోయాడు. మదిలోని మన్మధుడు సెవెంటీ మైల్స్ స్పీడ్‌తో చిందులు తొక్కడం ప్రారంభించే సరికి ఇకతాళ లేనంటూ పాలకడలిలో పుట్టిన బంగారు తామరలాంటి ఆమె మధన పీఠంపై చేయివేసాడు. అతని చేతిని మెల్లగా చీర కుచ్చిళ్ళు తీసి లోనికి జొనుపుకుంది. టైం వృధా కాకుండా ఆమె పెదవులందుకొని గండు తుమ్మెద పూరేకు నుండి అమృతాన్ని జుర్రుకున్నట్లుగా చుంబించ సాగాడు. ఆమెలోని ఆవేశం హద్దులు దాటగానే టకటక బ్లౌజ్ హుక్స్ విడదీసింది. క్షణంలో సవాలు చేస్తున్నట్లుగా వున్న ఆమె వక్షోజాలు అతని చేతుల్లో మంచుబంతుల్లా కరిగిపోసాగాయి. అతని ఎడమ చేయి ఆమె నడుము నాజూకుతనాల నుండి ఎబ్డోమన్ మీదికి కదిలింది. ఉన్నచోట వుండకుండా ఒక చేయి ఎత్తుపల్లాలలోన రెండోచేయి సమతల మైదానాల లోన విహరించసాగాయి. అలా అసలు రంగంలోకి దిగి అవకాశం దొరకకున్నా, ఆ అందాలరాశి ప్రతి అవయవపు అణువణువు అతని చేతులతో, పెదవులతో, అల్లరల్లరిగా గంటన్నర సేపు అల్లల్లాడి పోయాయి.

"లైట్లు వేసి నల్గొండ వచ్చింది దిగండయ్యా" అన్న బస్సు డ్రైవర్ కేకకి ఆమె చకచక బ్లౌజ్ హుక్స్ పెట్టుకొని సూట్‌కేస్ తీసుకొని "వస్తానండి' అని చెప్పి దిగిపోయింది.

ఆ తర్వాత అరగంటకు తన గమ్యస్థానం వచ్చేసరికి దిగి అత్తగారింటికెళ్లాడు శంకరం.

★ ★ ★

తెల్లారి లేచేసరికి ఎనిమిదైంది. ఇల్లంతా

కోలాహలంగా వుంది పెళ్ళికూతురవ్వబోతున్న అరుణ.

"నమస్కారం బావగారు. ప్రయాణంలో అలసినట్లున్నారు. కాస్త కాఫీ పట్టించి పడకెయ్యండి" అని నవ్వుతూ అంది.

"అబ్బె ఇక నిద్ర రావటం లేదు కాని కాఫీ పట్రా" అడిగాడు శంకరం.

"ఇదిగో ఇప్పుడే వస్తా" నంటూ లోనికి తుర్రమంది.

ఆదే సమయంలో శంకరం భార్య శకుంతల, మామ జగన్నాథం, అత్త దుర్గాంబ అందరు అక్కడి చేరుకొని కుశలప్రశ్నల వర్షం కురిపించారు.

"బాబూ బంగారం రేటు ఎంతుంది" అడిగాడు జగన్నాథం విషయానికొస్తూ.

వివరాలన్నీ బిల్లులో వున్నాయండి. మీరిచ్చిన పదివేల వరకే ఆభరణాలు తెచ్చాను అంటూ



"ఇదిగో శకుంతలా ఆ సూట్ కేస్ ఇలా పట్రా" పురమాయించాడు భార్యని.

బెడ్‌రూంలో నుండి సూట్ కేస్ తెచ్చి భర్తకిచ్చింది శకుంతల.

లాక్‌తెరచి చూసిన శంకరానికి మతి భ్రమించినట్లయింది.

వేసుకుంటావా అన్నట్లు ఒకే ఒక్క బ్లౌజ్ అందులో దర్శనమిచ్చింది.

శిలలా స్తాణువైనాడు శంకరం.

"ఏమైందండి" భార్య కంగారు.

"ఏమైంది బాబు" మామగారి ప్రశ్న

"బావా నా పెళ్లికి కొనుక్కొచ్చిన నగలేమైనవి" పెళ్లికూతురి ఆత్రుత. వారికి సమాధానం ఎలా చెప్పాలో తెలియక కుప్పగా కూలిపోయాడు శంకరం.